TELANGANA CAPITAL | సంపుటి 01 | సంచిక 30

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | గురువారం 09 మే 2024 | పేజీలు 6




## బీఆర్ఎస్ గ్రాఫ్ డౌన్!

2

పార్టీని వీడుతున్న క్యాడర్

ప్రజల్లోనూ పెద్దగా కనిపించని ఆసక్తి

ఉద్యమ పార్టీపై అంతటా అసంతృప్తి

ఎన్నికల్లో పోటీ నామమాత్రమే..

థర్డ్ ప్లేస్‌కే పరిమితం అంటూ టాక్

పార్టీలో విలువల్లేవని ఉద్యమకారుల ఆవేదన

యువత, విద్యార్థులు సైతం దూరంగా..

కార్యకర్తలను పట్టించుకోని వినోద్ కుమార్

ఇప్పటికే కార్పొరేటర్లు.. మాజీ ప్రజాప్రతినిధులు జంప్

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

పోలింగ్‌కు మరో ఐదు రోజుల గడువు మాత్రమే ఉంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ కనిపిస్తోంది. అయితే.. పోటీ రేసులో బీఆర్ఎస్ పార్టీ థర్డ్ ప్లేస్‌కు చేరుకున్నట్లుగా టాక్ నడుస్తోంది. మొన్నటివరకు గెలుపుపై ఆ పార్టీ నేతల్లో ఆశలు కనిపించినా.. ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. రోజురోజుకూ బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోతోందని ఆ పార్టీలోనే చర్చ నడుస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దానికితోడు పార్టీ నుంచి ఇతర పార్టీల్లోకి వలసలు కొనసాగుతుండడంతో వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఉద్యమ గడ్డపై ఆ పార్టీకి ఎదురీత తప్పడం లేదు. ఇంత జరుగుతున్నా ఆ పార్టీ అభ్యర్థిలో మాత్రం మార్పు రావడం లేదనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఇంకా కార్యకర్తలను దూరం పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదేళ్లలో ఉమ్మడి జిల్లాలో ఓ వెలుగు వెలిగిన గులాబీ పార్టీ ఇప్పుడు 'కారు' చీకట్లను కమ్ముకోవడం చూస్తున్నాం.

### కార్యకర్తలను పట్టించుకోని క్యాండిడేట్

యథా రాజా తథా ప్రజా అన్నట్లు.. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయినా పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదని కార్యకర్తలు అంటున్నారు. కనీసం ఎన్నికల సమయంలో కూడా ఎవరినీ పట్టించుకోవడం లేదని.. గుర్తు పట్టకుండా ఉన్నారని చెబుతున్నారు. అన్ని నియోజకవర్గాలు, అన్ని మండలాల్లో తిరుగుతున్నా కార్యకర్తలు మళ్లీ మళ్లీ పరిచయం చేసుకోవాల్సిన పరిస్థితే ఉందని అంటున్నారు. మరోవైపు.. తన దగ్గరి వ్యక్తులను మాత్రమే చేరదేసి.. వారితో ఎన్నికల అంశంపై చర్చలు నడిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కిందిస్థాయి కార్యకర్తలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు.




## సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరికీ తెలియదు

కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

బీఆర్ఎస్ ప్రభావం ఏమీ కనిపించదు

ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాలే ముఖ్యం

డబుల్ ఆర్ ట్యాక్స్‌తో ఢిల్లీకి కప్పం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

'దక్షిణ కాశీ భగవానుడు రాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే ఇక్కడికి వచ్చాను. ఇప్పటివరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. దేశంలో మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండీ కూటమికి ఓటమి తప్పదు. బిజెపి, ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీతో విజయం ఖాయమైంది. మిగిలిన 4 విడతల్లోనూ బిజెపి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బుధవారం వేములవాడ నిర్వహించిన 'వేములవాడ జన జాతర' సభకు ఆయన హాజరై మాట్లాడారు. ముందుగా 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు' అంటూ తెలుగులో ప్రసంగం చేశారు.

మిగతా 3

# బీఆర్ఎస్ గ్రాఫ్ డౌన్!

**పార్టీని వీడుతున్న క్యాడర్**

**ప్రజల్లోనూ పెద్దగా కనిపించని ఆసక్తి**

**ఉద్యమ పార్టీపై అంతటా అసంతృప్తి**

**ఎన్నికల్లో పోటీ నామమాత్రమే..**

**థర్డ్ ప్లేస్‌కే పరిమితం అంటూ టాక్**

**పార్టీలో విలువల్లేవని ఉద్యమకారుల ఆవేదన**

**యువత, విద్యార్థులు సైతం దూరంగా..**

**కార్యకర్తలను పట్టించుకోని వినోద్ కుమార్**

**కార్పొరేటర్లు.. మాజీ ప్రజాప్రతినిధులు జంప్**

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

పోలింగ్‌కు మరో ఐదు రోజుల గడువు మాత్రమే ఉంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ కనిపిస్తోంది. అయితే.. పోటీ రేసులో బీఆర్ఎస్ పార్టీ థర్డ్ ప్లేస్‌కు చేరుకున్నట్లుగా టాక్ నడుస్తోంది. మొన్నటివరకు గెలుపుపై ఆ పార్టీ నేతల్లో ఆశలు కనిపించినా.. ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. రోజురోజుకూ బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోతోందని ఆ పార్టీలోనే చర్చ నడుస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దానికితోడు పార్టీ నుంచి ఇతర పార్టీల్లోకి వలసలు కొనసాగుతుండడంతో వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఉద్యమ గడ్డపై ఆ పార్టీకి ఎదురీత తప్పడం లేదు. ఇంత జరుగుతున్నా ఆ పార్టీ అభ్యర్థిలో మాత్రం మార్పు రావడం లేదనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఇంకా కార్యకర్తలను దూరం పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదేళ్లలో ఉమ్మడి జిల్లాలో ఓ వెలుగు వెలిగిన గులాబీ పార్టీ ఇప్పుడు 'కారు' చీకట్లను కమ్ముకోవడం చూస్తున్నాం.

## ఉద్యమ గడ్డపై తప్పని ఎదురీత

తెలంగాణ మలి ఉద్యమం నుంచి కరీంనగర్ జిల్లా అంటే కేసీఆర్‌కు సెంటిమెంట్. ఉద్యమాన్ని సైతం ఇక్కడి నుంచే ప్రారంభించారు. చివరకు పార్టీని సైతం ఇక్కడే పురుడు పోశారు. ఉద్యమం నుంచి దశాబ్దం కాలం పాటు జిల్లా బీఆర్ఎస్ పార్టీకి తోడుగా నిలిచింది. ఉద్యమం సమయంలో కేసీఆర్ ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేస్తే కూడా భారీ మెజార్టీతో గెలిపించారు. ఆ తరువాత వినోద్ కుమార్‌ను సైతం అక్కున చేర్చుకున్నారు. కానీ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం పార్టీ ఊహించలేని ఫలితాలను చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుతం రోజురోజుకూ ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఎక్కడికక్కడ పార్టీ ఖాళీ అవుతోంది. ఒక్కొక్కరుగా సీనియర్లు పార్టీ నుంచి తప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ వీడి బీజేపీ, కాంగ్రెస్ బాట పడుతున్నారు.

## ఉద్యమకారులకు ప్రాధాన్యం కరువు

మరోవైపు.. పార్టీని నమ్ముకొని.. ఉద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఉద్యమకారులకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ముందు నుంచి వారంతా అసంతృప్తితో ఉన్నారు. ఉద్యమం నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న వారిని పట్టించుకోకపోవడంతో ఇప్పుడు వారు పార్టీ పెద్దలతో అంత సఖ్యతతో ఉండడం లేదనేది వాస్తవం. మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా ఉద్యమకారులను అధినేత కేసీఆర్ పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. రెండో సారి అధికారంలోకి వచ్చాక కూడా వారికి ప్రాధాన్యం ఇవ్వలేదు. వారికి నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ.. పార్టీ టికెట్ల అంశంలోనూ అన్యాయం చేశారనే అభిప్రాయం ఉద్యమకారుల్లో కనిపించింది. దాంతో ఇప్పటికే చాలా మంది ఉద్యమకారులు పార్టీని వీడి వెళ్లిపోయారు. సర్పంచులు, ఎంపీటీసీలు , జడ్పీటీసీలు.. ఇతర ప్రజాప్రతినిధులు చాలా వరకు వదిలి వెళ్లారు.

## ప్రచారంలో కనిపించని యూత్, విద్యార్థులు

ఏ పార్టీకి అయినా యువత, విద్యార్థుల ఓట్లు చాలా కీలకం. ఏటా యూత్ ఓట్లు పెరుగుతూనే ఉన్నాయి. కానీ.. వారి ఓట్లను కాపాడుకోవాల్సిన బీఆర్ఎస్ పార్టీ వారి పట్ల నిర్లక్ష్యం చూపుతున్నట్లు అర్థం అవుతోంది. మొన్నటి వరకు పార్టీలో తిరిగిన యువ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఇప్పుడు మచ్చుకైనా కనిపించడం లేదు. ఎందుకంటే.. ఇటు స్థానిక నాయకులు, పార్టీ పెద్దల నుంచి వారికి పెద్దగా సపోర్టు లేకపోవడంతోనే వారి పార్టీకి అంటిముట్టనట్లుగా ఉంటున్నారని సమాచారం. ప్రధానంగా పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ సైతం తమను లెక్కచేయడం లేదని వారికి వారే గుసగుసాలాడడం కనిపించింది. తమకు ప్రాధాన్యం లేని దగ్గర.. తాము ప్రచారం చేయడం ఎందుకని దూరంగా ఉండిపోతున్నట్లు తెలుస్తోంది.

## కేసులు.. కార్పొరేటర్ల జంప్

మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ నగరంలో అవినీతి, అక్రమాల మరక అంటుకుంది. చాలా మంది ఆ పార్టీ నేతలు అధికారాన్ని ఆసరా చేసుకొని అవినీతికి పాల్పడ్డారు. ఇష్టారాజ్యంగా భూములు కబ్జాలు చేశారు. చాలా మంది సామాన్య ప్రజలను వేధించారు. అధికారం చేతిలో ఉందని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఆస్తులను లాక్కున్నారు. దొంగ పత్రాలతో భూములను కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లు, రూరల్ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధుల అక్రమాలకు అడ్డు లేకుండా పోయింది. ఇప్పటికే చాలా మందిపై కేసులు నమోదయ్యాయి. చాలా వరకు జైలుకు సైతం వెళ్లారు. ఆ పరిణామం కాస్త పార్టీకి పెద్ద ఎత్తున డ్యామేజీ చేసింది. కరీంనగర్ అసెంబ్లీ నియోజవర్గం పరిధిలో పార్టీపై ప్రజల్లోనూ విశ్వాసం పోయింది. ఇక పార్టీకి భవిష్యత్ లేదని భావించిన పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే బీఆర్ఎస్‌ను వీడారు. ఇటీవల 8 మంది కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. రెండు రోజుల క్రితం ఇద్దరు కాషాయం కండువా వేసుకున్నారు. దాంతో బీఆర్ఎస్ ఖాతాలో నుంచి పది మంది కార్పొరేటర్ల సంఖ్య మైనస్ అయింది. ముందు ముందు ఇంకో 25 మంది కార్పొరేటర్లు పార్టీని వీడేందుకు రెడీ అయ్యారని తెలుస్తోంది. వారితోపాటు చాలా మంది మాజీ ప్రజాప్రతినిధులు సైతం ఇటీవల వేరే పార్టీలోకి వెళ్లిపోయారు. అటు గ్రామ స్థాయి, నియోజకవర్గ స్థాయిలోనూ పార్టీ ఖాళీ అవుతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇప్పటికి సుమారు 50 శాతం మేర పార్టీ ఖాళీ అయిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కష్టతరంగానే మారినట్లు తెలుస్తోంది.




## ఎన్నికల రేసులో మూడో స్థానమే..!

పార్లమెంట్ ఎన్నికల రేసులో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితం అన్నట్లుగా టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ నాన్ లోకల్ అంటూ అటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు దుమ్మెత్తిపోస్తున్నారు. గెలిచాక ఎక్కడ ఉంటారని ప్రశ్నిస్తున్నారు. దాంతో వినోద్ కుమార్ వారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఆయన తరఫున కూడా మాట్లాడేవారు కరువయ్యారు. ఆ పార్టీలకు కౌంటర్ ఇచ్చే నేతలే కనిపించడం లేదు. ఎంతసేపూ తాను ఎంపీగా ఉన్నప్పుడు అది చేశా.. ఇది చేశా.. అని చెప్పుకుంటున్నారే తప్పితే భవిష్యత్‌లో చేసేదేం చెప్పడం లేదనే అసంతృప్తి సైతం ప్రజల్లో కనిపిస్తోంది. మరోవైపు.. ఇప్పటికే రాష్ట్రంలో అధికారం కోల్పోయిన పార్టీకి ఓటు వేస్తే వృథా తప్పితే.. గెలిచి చేసేది ఏముందనే అభిప్రాయం సైతం ఓటర్లలో కనిపిస్తున్నట్లు సమాచారం. అందుకే.. ఆ పార్టీ ఈ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితం కాక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కార్యకర్తలను పట్టించుకోని క్యాండిడేట్

యథా రాజా తథా ప్రజా అన్నట్లు.. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయినా పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదని కార్యకర్తలు అంటున్నారు. కనీసం ఎన్నికల సమయంలో కూడా ఎవరినీ పట్టించుకోవడం లేదని.. గుర్తు పట్టకుండా ఉన్నారని చెబుతున్నారు. అన్ని నియోజకవర్గాలు, అన్ని మండలాల్లో తిరుగుతున్నా కార్యకర్తలు మళ్లీ మళ్లీ పరిచయం చేసుకోవాల్సిన పరిస్థితే ఉందని అంటున్నారు. మరోవైపు.. తన దగ్గరి వ్యక్తులను మాత్రమే చేరదేసి.. వారితో ఎన్నికల అంశంపై చర్చలు నడిపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కిందిస్థాయి కార్యకర్తలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు.



## బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలో ఉపాధి హామీ కూలీలను కలిసి బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు ఓటు వేసి మంచి మెజార్టీ తో గెలిపించాలని కోరారు,వినోద్ కుమార్ ప్రశించే గొంతుక అని ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో కూలి పని చేస్తున్న ప్రజలకు, మత్స్యకారులకు అల్పాహారాన్ని, చల్ల అందించారు. ఒగ్గు నర్సయ్య యాదవ్, ఎండి సాదుల్, కూనబోయిన రఘు, ఎండి సలీం, డొంతుల శంకర్, భాస్కర్, నర్సయ్య, దుర్గయ్య, సతీష్, రాములు, తిరుపతి, మహేష్, సమీర్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే ఆరు గ్యారెంటీలు...

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంగాధర:** ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గంగాధర మండలంలోని కొండన్నపల్లి, కొరిక్యాల, ఉప్పర మల్యాల రంగారావుపల్లి, తాడిచెర్రి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్లపాటు కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు, ఒక్క పెన్షన్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన పేరుతో గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, జూన్ మాసం నుండి గ్రామాలలో రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పుకొచ్చారు. అలాగే ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతామని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కులం మతాల పేరుతో



ప్రజలను యువతను రెచ్చగొట్టడం తప్ప పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు.. స్థానికుడు సౌమ్యుడు అయిన వెలిచాల రాజేందర్రావును గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్కం అనురాధ- నర్సయ్య, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల కూడా తిరుమల రావు, వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మనోహర్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

# సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరికీ తెలియదు**

**కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం**

**బీఆర్ఎస్ ప్రభావం ఏమీ కనిపించదు**

**ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాలే ముఖ్యం**

**డబుల్ ఆర్ ట్యాక్స్‌తో ఢిల్లీకి కప్పం**

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** 'దక్షిణ కాశీ భగవానుడు రాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే ఇక్కడికి వచ్చాను. ఇప్పటివరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. దేశంలో మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండీ కూటమికి ఓటమి తప్పదు. బిజెపి, ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీతో విజయం ఖాయమైంది. మిగిలిన 4 విడతల్లోనూ బిజెపి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బుధవారం వేములవాడ నిర్వహించిన 'వేములవాడ జన జాతర' సభకు ఆయన హాజరై మాట్లాడారు. ముందుగా 'నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు' అంటూ తెలుగులో ప్రసంగం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజలెవరికీ తెలియదు. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. అసలు బీఆర్ఎస్ ప్రభావం ఏమీ కనిపించదు. తెలంగాణలో ప్రజలందరూ నా పదేళ్ల పాలన తీరు చూశారు. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది' అని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు చేసుకున్నామని, జమ్మూ కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమైందని, రక్షణరంగంలో ఆయుధాలు ఇతర దేశాలకు ఎగుమతి చేసుకుంటున్నామని, మీరందరూ ఓటు వేసి గెలిపించడం వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. ఈ సభకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలందరికీ శిరస్సువంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆర్థిక, వ్యవసాయ రంగాన్ని అణచివేసి సమస్యల వలయంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయని, పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని స్పష్టం చేశారు. 'వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తున్నాం. నానో యూరియా, కిసాన్ సమ్మాన్ నిధితో రైతులను ఆదుకుంటున్నాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. దేశవ్యాప్తంగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. ప్రతి ఇంటికీ నరేంద్ర మోదీ ప్రభుత్వం పథకాలను చేరేలా పనిచేస్తున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు వారి కుటుంబాలే ముఖ్యం. బీజేపీ అంటే నేషన్ ఫస్ట్ పార్టీ. దేశమే ముఖ్యమని భావించే పార్టీ' అని చెప్పారు. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' అనే నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని, నాణేనికి బొమ్మాబొరుసులాంటివి అని ఆరోపించారు.

**బీఆర్ఎస్‌ను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నం**

తెలంగాణ ఏర్పడినప్పుడు టీఆర్ఎస్ తెలంగాణ మేలు చేస్తుందని భావించాం. కానీ, కేవలం కేసీఆర్ కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. కాంగ్రెస్ పార్టీ వంశపారపర్య రాజకీయాలతో దేశ ప్రజలను వంచించింది. పీవీ నరసింహారావును ఆ పార్టీ తీవ్రంగా అవమానించింది. పీవీ మరణం తర్వాత పార్థివదేహాన్ని గౌరవించకుండా బయటకు తరలించింది. ఆయనను భారతరత్నతో గౌరవించిన ఘనత బిజెపిదే' అని అన్నారు. అవినీతిలో, కుంభకోణాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎటువంటి తేడాలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ అవినీతి గురించి మాట్లాడారని, ఓటుకు నోటు కేసులో కాంగ్రెస్ నాయకుడు చిక్కిన తర్వాత కూడా సమగ్ర విచారణ చేయలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి గురించి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ.. సరైన దర్యాప్తు జరపకుండా బీఆర్ఎస్‌ను కాపాడే ప్రయత్నం చేస్తోంది. డబుల్ ఆర్ ట్యాక్స్‌తో ప్రజలను పీడించి ఢిల్లీకి కప్పం కడుతున్నారని, కాంగ్రెస్ పీడ నుంచి, డబుల్ ఆర్ ట్యాక్స్ నుంచి విముక్తం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు హైదరాబాద్‌ను దారాధత్తం చేశాయని అన్నారు. రిజర్వేషన్లన్నీ ముస్లింలకే చెందాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీలపై తీవ్ర వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగలకు న్యాయం చేయాలని కోరుతుంటే.. మాదిగలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లన్నీ ముస్లింలకు చెందాలని మాట్లాడుతున్నారని అన్నారు. అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం నుంచి ఆలయానికి తలుపులు పంపించామని, దీనిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దీనిపై ఈర్ష్య, ద్వేషం వ్యక్తం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

**6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా?... దొంగల ముఠానేత రాహుల్ కావాలా?**

## వారెవ్వా.. పొద్దు పొద్దుగళ్ల ఇంత జన ప్రవాహమా?

**వేములవాడ జనసభకు ప్రజలు తరలిరావడంపై మోదీ ఫిదా**

**గుజరాత్ లో కూడా ఇంత ప్రజాస్పందన చూడలేదంటూ భావోద్వేగం**

**బండి సంజయ్ చేయి పట్టి అభినందించిన మోదీ**

'వేములవాడ జనసభ' పేరుతో ఎములాడ రాజన్న సన్నిధిలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉదయం 10 గంటలకే బహిరంగ సభకు భారీగా జనం తరలివచ్చారు. సరిగ్గా 10.30 గంటలకు సభ ప్రాంగణానికి వచ్చిన మోదీ జన ప్రవాహాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిపోగా... బయట నుండి ఇంకా జనం తరలివస్తూనే ఉన్న దృశ్యాలను హెలికాప్టర్ ద్వారా తిలకించిన మోదీ జనసందోహాన్ని చూసి ఫిదా అయ్యారు. ఈ విషయాన్ని మోదీ మనసులోనే దాచుకోకుండా బాహాటంగానే సభలో ప్రస్తావించారు. "నేను ఎన్నో ఏళ్లపాటు గుజరాత్ లో 3సార్లు సీఎంగా పనిచేసిన. గుజరాత్ తో నా అనుబంధం మీకు తెలిసిందే.. అక్కడ ఎన్నో ఎన్నికలు చూసిన. కానీ గుజరాత్ లో కూడా పొద్దు పొద్దుగాళ ఇంత పెద్ద జనసందోహాన్ని నేను ఎన్నడూ చూడలేదు. కానీ ఇక్కడ ఇంతమంది జన సందోహం తరలిరావడం... సభ బయట కూడా భారీగా జనం వస్తున్న దృశ్యాలను చూస్తుంటే... మీ అందరూ నాపట్ల చూపుతున్న ప్రేమాభిమానానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.."అంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే ఖాయమైందని చెప్పిన మోదీ కాంగ్రెస్ పార్టీ అతి కష్టం మీద ఎవరో అభ్యర్థిని బరిలో దించినా ఓటమి ఖాయమైందని చెప్పారు. ఇగ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ పూర్తిగా గల్లంతైందని పేర్కొన్నారు. మరోవైపు సాక్షాత్తు ప్రధానమంత్రే దక్షిణ కాశీకి వచ్చి బండి సంజయ్ కు మద్దతు పలకడం ఒక ఎత్తయితే... సభకు తరలివచ్చిన జన సందోహంతో ఫిదా కావడంతో బీజేపీ శ్రేణుల ఆనందానికి అవధుల్లేవు. మోదీ..మోదీ...బీజేపీ జిందాబాద్...బీజేపీ జిందాబాద్ అంటూ అడుగడుగునా నినాదాలు చేస్తూ సభ ఆద్యంతం తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూనే ఉండటం గమనార్హం.







**బండి పంచ్‌లకు ఈలలు, చప్పట్లతో మారుమోగిన జనసభ**

'వేములవాడ జన సభ' సాక్షిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్‌పై పంచ్‌ల వర్షం కురిపించారు. కాశీ నుండి దక్షిణకాశీకి వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోదీని కాశీవిశ్వేశ్వర ప్రతిరూపంగా అభివర్ణిస్తూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 6 అడుగుల బుల్లెట్ మోదీ కావాలా? దొంగల ముఠా బ్యాచ్ కాంగ్రెస్, రాహుల్ కావాలా? ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్‌ను గద్దె దించి మెడలు పట్టి గెంటేసిన జగ మొండి నరేంద్ర మోదీ అని వ్యాఖ్యానించారు. 'పక్కా లోకల్ మోదీ, మేడ్ ఇన్ భారత్ బీజేపీ.. నాన్ లోకల్ సోనియాగాంధీ... మేడ్ ఇన్ బ్రిటీష్ పార్టీ కాంగ్రెస్.. ఎవరు పక్షాన నిలుస్తారో ఆలోచించుకోవాలి' అని కోరారు. మోదీ గొప్పతనాన్ని వివరిస్తూ ఆరడుగుల బుల్లెట్‌గా అభివర్ణించారు. బండి సంజయ్ పంచ్‌లకు వేములవాడ జనసభ ఉర్రూతలూగింది. సంజయ్ విసిరే ప్రతి పంచ్ కు అడుగడుగునా ఈలల, చప్పట్లు, కేరింతలతో జనం హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. 'కాశీ విశ్వేశ్వరుడి ప్రతిరూపమే నరేంద్రమోదీ. దేశ చరిత్రలో తొలిసారి దక్షిణకాశీకి విచ్చేసిన నాయకుడు మోదీ మాత్రమే. మోదీ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తీసే కుట్రను కాంగ్రెస్ చేస్తోంది. నరేంద్ర మోదీకి ఆస్తిపాస్తులు... బ్యాంకు బ్యాలెన్స్ లేవు. ప్రధాని పదవి వద్దనుకుంటే జబ్బకు సంచి వేసుకుని పోయే మహనీయుడు మోదీ. నా మోదీని కించపరుస్తున్న కాంగ్రెస్ నేతలారా.. ఖబడ్దార్. నా మోదీ మొండిమొలోడు కాదు... ఈ దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్‌ను మెడలు పట్టి బయటకు గెంటేసిన జగమొండి నా మోదీ. 370 ఆర్టికల్ ను రద్దు చేసి ఏక్ దేశ్ మే దో విధాన్...దో ప్రధాన్... దో నిషాన్ నహీ చలేగా అంటూ నినదించిన నా శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేసి వేలాది మంది బలిదానాలకు సార్ధకత చేకూర్చిన జగమొండి నా మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి.. ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించిన జగమొండి మోదీ. హిందువుల 5 వందల ఏళ్ల నాటి కల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట కార్యాన్ని స్వహస్తాలతో నెరవేర్చిన జగమొండి నా మోదీ. కరోనా వ్యాక్సిన్ అందించి 140 కోట్ల మంది ప్రజలకు ప్రాణాలను కాపాడిన జగమొండి నా మోదీ. మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6 వేల కోట్లకుపైగా వెచ్చించి తెరిపించిన జగమొండి నా నరేంద్రమోదీ. పార్లమెం ట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించిన జగ మొండి నా మోదీ. నరేంద్ర మోదీ 'మేడ్ ఇన్ భార త్'... మరి సోనియా మైనో, రౌల్ విన్సీ ఎవరు?.. మేడ్ ఇన్ ఇటలీ. మా భారతీయ జనతా పార్టీ మేడ్ ఇన్ ఇండియా... మీ కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది మేడ్ ఇన్ బ్రిటీష్. నా మోదీ పక్కా లోకల్. మరి సోనియా ఎక్కడి నుండి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలే. పక్కా లోకల్ మోదీ కావాలా? నాన్ లోకల్ రాహుల్ విన్సీ, సోనియా మైనో కావాల్నా..?. మేడ్ ఇన్ భారత్ పార్టీ కావాల్నా? మేడ్ ఇన్ బ్రిటన్ పార్టీ కావాల్నా?' అని కోరారు. 6 గ్యారంటీలను అడిగితే గాడిద గుడ్డు చూపిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వమే పెద్ద గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు.

GENERAL NEWS




# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట/రామడుగు/గన్నేరువరం/బెజ్జంకి:** రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్, ఎంపీటీసీ కర్వేద స్వప్న, కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కూనబోయిన బాలరాజు, అమరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు సురేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేశం, లింగం, మామిడి రాజు, ఒగ్గు మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, పాక్స్ డైరెక్టర్ బద్దం ఎల్లారెడ్డి, నరేష్, జెట్టి మల్లేశం, రాకేజ్, ఉస్మాన్, తిరుపతి, అనిల్, రమేష్, దాసు, నరేందర్ రెడ్డి, కన్న య్య, రవీందర్ రెడ్డి, మల్లయ్య, మహేందర్ రెడ్డి, శ్రీను, బాబు, సురేందర్, తిరుపతి, చంద్రమౌళి, కొట్టె వెంకన్న,వెంకటేష్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

**రామడుగులో..**

మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన పురస్కరించుకొని బుధవారం రామడుగు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోరుకునే పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి హరీష్, దేశ పల్లి మాజీ సర్పంచ్ రమేష్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బంజారా శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పలు గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గన్నేరువరంలో..**

గన్నేరువరం మండల కేంద్రంలో బుధవారం మంత్రి పొన్నం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చిట్కూరి అనంతరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, బూర వెంకటేశ్వర్, బొడ్డు భూపతి బుర్ర మల్లేశం గౌడ్, న్యాత జీవన్, కవ్వంపల్లి రాజయ్య, కొమురయ్య, అంజయ్య, దామోదర్, అనిల్, ప్రశాంత్, న్యాత నరేష్, మంగరాపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకి మండలంలో..**

గుగ్గిళ్ళ మాజీ సర్పంచ్, బెజ్జంకి మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డిపల్లెలోని వృద్ధాశ్రమంలో పొన్నం జన్మదినం సందర్భంగా బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మైల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానగొండ శ్రావణ్, మండల అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, బోనాల ఐలయ్య, మానాల శ్రీనివాస్, బోయిని ప్రశాంత్, సందీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. బెజ్జంకిలో పలువురు కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, బొనగం లక్ష్మినారాయణ, లింగాల లక్ష్మణ్, జెల్ల ప్రభాకర్, రోడ్డ మల్లేశం,గుడెల్లి శ్రీకాంత్ , బొనగం రమేష్, తదతరులు పాల్గొన్నారు.








## జోరు పెంచిన బీఆర్ఎస్ శ్రేణులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** బీఆర్ఎస్ పార్టీకి భారీ ఆధిక్యం కట్టబెట్టే లక్ష్యంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు గోపాల్‌పూర్, మైలారం, చాకలివానిపల్లి గ్రామాల్లో జోరు పెంచారు. గన్నేరువరం మండల ప్రధాత వినోద్ అన్న అని తెలిపారు. మారుమూల ప్రాంతం మండల ఏర్పాటుతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు , సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను వేడుకుంటూ ముందుకు సాగారు.ఇంటింటా మరియు ఉపాధి కూలీలతో ముచ్చటించి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చెన్నాల నగేష్, కాల్వ మోహన్, నూకల తిరుపతి, చింటూ, వారాల పర్శరాములు, సతీష్, వెంకటమల్లు యాదవ్, నక్క మల్లయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువతకు అన్యాయం చేసింది బీజేపీ, బీఆర్ఎస్‌లే..

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్రంలోని యువతకు అన్యాయం చేసింది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలేనని, మతం పేరుతో ప్రాంతం పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని, ఇప్పటికీ చూస్తున్నారని ఈ విషయాన్ని అందరూ గమనించాలని యువ కాంగ్రెస్ నేత జెరిపోతుల మధు కోరారు. బెజ్జంకిలో విలేకరులతో మాట్లాడుతూ నేటికీ గ్రామంలోని ప్రభుత్వ కట్టడాలన్నీ కాంగ్రెస్ పార్టీ నిర్మించినవేనని, ఏ ఒక్కటి కూడా ఆ రెండు పార్టీలు చేయలేదని, ఇది గమనించాలని యువతకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో మన నియోజకవర్గ అభివృద్ధి కొరకు యువత ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునిల్, బక్కోళ్ల శంకర్, లింగాల మహేష్, బోనగిరి అశోక్, అనిల్, అరుణ్, దిలీప్, గోపి, లక్ష్మణ్, రాజు తదతరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** 1998-99లో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందడంతో ఆ కుటుంబానికి అండగా తామున్నామని అలనాటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. చిన్ననాటి మిత్రులంతా కలిసి 20వేల రూపాయల వరకు పోగుచేసి 20 వేల రూపాయల నగదు ను బెజ్జంకి మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన అంకం సతీష్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు కంపల్ శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా బుధవారం గుండ్లపల్లి, చీమలకుంటపల్లి, కాసింపేట, పారువెల్ల ప్రభుత్వ పాఠశాలలలో జరుగుతున్న పనులను ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా మరుగు దొడ్లు, మూత్రశాలలు నిర్మాణాలు చేయాలన్నారు. ప్రభుత్వ నిధులతో జరుగుతున్న తరగతి గదుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో తీగల శంకర్, పంచాయతీ రాజ్ ఏఈ స్నేహజ్యోతి, ఏఓ కిరణ్మయి, వీవోలు తదితరులు ఉన్నారు.





## బీరప్ప, కామరతి చౌడాలమ్మ కళ్యాణం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప కామారతి చౌడాలమ్మల కల్యాణ మహోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. కళ్యాణోత్సవంలో పాల్గొని తిలకించారు. అనంతరం కవ్వంపల్లిని, ఎంపీపీ వెంకటరమణారెడ్డిని ఆలయ కమిటీ శాలువాలతో సత్కరించింది. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు అంతగిరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని విష్ చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణా రెడ్డి హుస్నాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



### రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు

## కాంగ్రెస్‌లో చేరిక

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఒంటెల సంపత్ రెడ్డి, దేవక్కపల్లికి చెందిన పలువురు నేతలతో కలిసి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సమక్షంలో బెజ్జంకి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు దేవక్కపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రజిత సంపత్, కొండ మల్లారెడ్డి, వార్డు సభ్యులు సుజాత వెంకటరెడ్డి, మెరుగు భారతి, కనకయ్య, బండ రాజు, వరాల అశోక్, రావుల అనిల్ రెడ్డి, అటికం



సత్తయ్యతోపాటు 200 మంది వరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నేత పులి కృష్ణ, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, రావుల నరసయ్య, జంగిడి సంజీవరెడ్డి, జెల్లా ప్రభాకర్, అజయ్, మధు, గోవర్దన్, గణేష్, నవీన్, తిరుపతి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినోద్‌ను గెలిపించండి

### ఇల్లంతకుంట వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు మద్దతుగా మండల వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిపించాలని కోరారు. పార్లమెంట్‌లో 2014 నుండి 2019 వరకు 102 చర్చల్లో 550కి పైగా అత్యధిక ప్రశ్నలు అడిగిన వ్యక్తి వినోద్ కుమార్ అని అన్నారు. కరీంనగర్‌కి స్మార్ట్ సిటీ తెచ్చి వెయ్యి కోట్ల రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేసింది వినోద్ కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదగోని నరేష్, గడ్డమీది అరవింద్, నల్లగొండ మహేష్, గంగు అనిల్, కొండికొప్పుల విజయ్, సుదగోని వంశీ, గడ్డమీది రాకేష్, జెగ్గి నరేష్, తిరుపతి, గొడుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాపూర్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని వీరాపుర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రె స్ పార్టీ కరీంనగర్ పార్లమెంటరీ అభ్యర్థి రాజేందర్



రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్య క్షులు తాళ్లపల్లి తిరుపతి, దేవదాస్, అర్చనపల్లి భూమయ్య, చుక్క సమీకృత్, మల్లేష్, రాజిరెడ్డి, బాల్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతిరెడ్డి, వంశీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు. నర్సింహులపల్లిలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను, కరపత్రాలను పంచారు.



## బెజ్జంకిలో పోలీసుల కవాతు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కేంద్ర పోలీసు బలగాలతో బుధవారం బెజ్జంకి, గుండారం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కేంద్ర బలగాలతోపాటు బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి, సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి, బెజ్జంకి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓగులపూర్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మండలంలోని ఒగులాపూర్ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటు వేయవలసిందిగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ రాజేందర్ రావు సౌమ్యుడు అని, కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని కేంద్రంలో కూడా కాంగ్రెస్ వస్తే రాష్ట్రానికి నిధులు అధిక మొత్తంలో తీసుకువచ్చి అభివృద్ధిలో అగ్రగామిగా నిలవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

POLITICAL NEWS





## నమూనా బ్యాలెట్‌తో ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజంకి మండల కేంద్ర అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లిలో నమూనా బ్యాలెట్‌తో ఓటు హక్కు వినియోగాన్ని వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడుకని నరసింగం, రావుల నరసయ్య, దోనే శ్యామ్, లక్ష్మణ్, గువ్వాడి రాజేందర్, తిప్పారపు రాజేందర్, నరేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

తెలంగాణ కాపిటల్ న్యూస్, బెజ్జంకి: బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన రైతుబంధు మాజీ అధ్యక్షుడు ఒంటెల సంపత్ రెడ్డి, బేగంపేట గ్రామానికి చెందిన మామిడి శ్రీనివాస్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ నామమాత్రంగా అయిపోతుందని బాహాటంగానే అంటున్నారు. 15 సంవత్సరాలుగా పలువురు నేతలు బీఅర్ఎస్‌ను అంటి పెట్టుకున్న వారు ఆ పార్టీకి గుడ్ బై చెప్పడం ఉదాహరణగా చూపిస్తున్నారు. ఇప్పటికి అయినా బీఅర్ఎస్ నేతలు దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే, తీవ్రంగా నష్టపోతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కనుమరుగు అయ్యే పరిస్థితి బెజ్జంకి మండలంలో ఎదురు కాకతప్పదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు.





## కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

### బీఆర్ఎస్ రాష్ట్ర నేత గవ్వ వంశీధర్ రెడ్డి

### వెంకటేశ్వరపల్లిలో విస్తృత ప్రచారం





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ:** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గవ్వ వంశీధర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వి స్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటర్‌ను పలకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలో ఆ ఆవశ్యకతను వివరిస్తున్నట్లు చెపపారు. ఓటు అడుగుతున్న సందర్భంలో ప్రజలందరూ సానుకూలంగా స్పందించారని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని అంటున్నారని తెలిపారు. మరొకసా రి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేయమని ఓటర్లు అన్నారని వెల్లడించారు. బండి సంజ య్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ఆయన ఏమి చేయలేదని విధ్వంసాల వైపు కాకుండా అభి వృద్ధి వైపే తాము ఉంటామని ఓటర్లు ముక్త కంఠంతో చెప్పడం జరిగిందన్నారు. మెదక్, సిద్దిపేట, హుస్నాబాద్, బస్వాపూర్ మీదుగా సుందరగిరి, నవాబుపేట, కోహెడ, శనిగరం మీదుగా రహదారిని మంజూరు చేయించిన నాయకుడు బోయినపల్లి వినోద్ కుమార్ అని ప్రజలకు గుర్తు చేశారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వెంకటేశ్వరపల్లి గ్రామం లో పార్టీ నాయకుల గ్రామ ప్రజల సహకా రంతో మెజారిటీ ఇచ్చే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట ఆంజనేయులు, గవ్వ కిషన్ రెడ్డి, రెడ్డి రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ రమేష్, గుజ్జ శ్రీనివాస్ రెడ్డి, తోట రాజ్ కుమార్, రెడ్డి చంద్రారెడ్డి, బెతెల్లి రవీందర్ రెడ్డి, దానబోయిన వెంకటస్వామి, దానబోయిన శరత్, అనిల్, రాజు, నరేందర్, ముడికే శ్రీనివాస్, బొగ్గుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.